Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 188 | Friday : 04.07.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :188 | శుక్రవారం 4 జులై 2025 | వెల : 3 | పేజీలు : 4




WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి సెల్ : 9440815774

# లోకల్ బాడీ ఎన్నికలకు రెడీ

- త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిం చడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం
- త్వరలోనే రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.
- స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఏడాది సెప్టెంబర్ 30లోపు పూర్తి చేయాలని హైకోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో త్వరలోనే ఎన్నికల నగరా మోగనుందని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. కాగా, స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఏడాది సెప్టెంబర్ 30లోపు పూర్తి చేయాలని హైకోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణలో పల్లెల్లో త్వరలోనే ఎన్నికల జాతర మొదలు కానుంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ వంటి స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిం చడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తదితరులు సీఎంను కలవగా.. వారితో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. త్వరలోనే రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గచ్చిబౌలి, బాగ్ లింగంపల్లిలోని తమ ట్రస్ట్ భవనాలకు పన్ను మినహాయింపు ఇవ్వాలని సీపీఎం నేతలు కోరగా.. ఈ విషయాన్ని పరిశీలిస్తానని సీఎం హామీ ఇచ్చారు. సేవాభావంతో పనిచేస్తున్నందున పన్ను మినహాయింపు ఇవ్వాలని సీపీఎం నేతలు కోరారు. కాగా, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు ఇటీవల కీలక తీర్పు వెలువరించింది. సెప్టెంబర్ 30, 2025లోపు సర్పంచ్ ఎన్నికలు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలను సకాలంలో నిర్వహించడం లేదంటూ దాఖలైన పలు పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తీర్పును వెలువరించింది. ప్రభుత్వం 30 రోజులు, ఎన్నికల సంఘం 60 రోజులు సమయం కోరినప్పటికీ న్యాయస్థానం 90 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. తెలంగాణలో సర్పంచుల పదవీకాలం 2024 ఫిబ్రవరి 1న ముగియగా, మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ఈ ఏడాది జనవరి 26న పూర్తయ్యింది.అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీ, 50 శాతం రిజర్వేషన్లు మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం రిజర్వేషన్లపై తర్జనభర్జన పడుతోంది. చట్టప్రకారం బీసీలకు రిజర్వేషన్ ఖరారు కాకుంటే పార్టీ తరపున అయినా అమలు చేయాలని భావిస్తోంది. అందుకు కసరత్తు సైతం మె?దలుపెట్టింది. ఇక ఇటీవల హైకోర్టు తీర్పుతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ వేగవంతం అయింది. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి సైతం స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక ప్రకటన చేయటంతో ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు సమరానికి సిద్ధమవుతున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈనెల 4న హైదరాబాద్ కు రానున్నారు. ఎల్బీ స్టేడియంలో జరిగే గ్రామస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని దిశా నిర్దేశనం చేయనున్నారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయడానికి నాయకులకు కార్యకర్తలకు పలు సూచనలు చేయనున్నారు. స్థానిక సమరానికి - మిగతా3లో



## భారత్‌పై ‘ఆర్థిక బంకర్ బస్టర్’

- అమెరికాకు ఆందోళనలు తెలియజేశామన్న జైశంకర్
- తమ ఆందోళనలను ఆ సెనెటర్‌తో ఇప్పటికే పంచుకొన్నాం
- ఆ బిల్లు వాస్తవరూపం దాలిస్తే ఎదురయ్యే ఇబ్బందులపై తమకు అవగాహన ఉంది
- ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే.. రష్యా నుంచి పెద్దమొత్తంలో ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం

## ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు

- జగన్‌పై సీఎం చంద్రబాబు ఫైర్
- సింగయ్య భార్యను బెదిరించి రాజకీయం చేస్తారా
- కారు కింద పడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించే ఓపిక కూడా లేదా
- నీతిమాలిన వాళ్లు, రౌడీలు రాజకీయాల్లో ఉన్నారు
- చిల్లిగవ్వ కూడా ఖర్చు చేయని వాళ్లు తమ ప్రభుత్వం గురించి మాట్లాడుతున్నారు
- బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ నష్టం లేదు
- సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే రెండు తెలుగు రాష్ట్రాలు బాగుపడతాయి




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, చిత్తూరు**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగయ్య భార్యను బెదిరించి రాజకీయం చేస్తారా అని ప్రశ్నించారు. కారు కింద పడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించే ఓపిక కూడా లేదా అని నిలదీశారు. కనీస బాధ్యత, సామాజిక స్పృహ లేకుండా ప్రవర్తిస్తారా అని మండిపడ్డారు. కారు కిందపడిన వ్యక్తిని కుక్కపిల్ల మాదిరిగా పక్కన పడేస్తారా అని ఫైర్ అయ్యారు. ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు చేస్తుంటారని ధ్వజమెత్తారు. కుప్పంలో రెండోరోజు సీఎం చంద్రబాబు పర్యటించారు. కుప్పం ప్రభుత్వ ఆస్పత్రిలో ఇవాళ(గురువారం) ఏపీలోనే తొలి - మిగతా3లో



## కేసీఆర్ మాట్లాడితే నేను మాట్లాడతా.. వారితో సంబంధం లేదు

- హరీష్‌రావు ఉత్తి ఎమ్మెల్యే, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కాదు
- అసెంబ్లీకి ప్రతిపక్ష నేత వచ్చి మా తప్పు ఒప్పులను చెప్పాలి.
- కేసీఆర్ సలహాలు ఇస్తే స్వీకరిస్తాం.

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అన్నిఅంశాలపై చర్చ జరుపుతామన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. కేసీఆర్, మేము ఉద్యమంలో పని చేశామని, తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని కోమటిరెడ్డి అన్నారు. తమకు హరీష్ రావు, కేటీఆర్‌లతో సంబంధం లేదని, వారు తమ లెక్కల్లోకి రారని - మిగతా3లో



## భాజపాతో ‘చేయి’కలిపింది

- కాంగ్రెస్‌తో మాకు పొత్తు లేదు: కేజ్రీవాల్
- ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో అధికార భాజపాకు కాంగ్రెస్ సహకరించింది
- కాంగ్రెస్ సారథ్యంలో విపక్ష పార్టీలతో ఏర్పాటైన ‘ఇండియా’ కూటమి కేవలం గతఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికలకు ఉద్దేశించింది మాత్రమే

## తెలంగాణ నీటి వాటాను ఏపీకి దారాదత్తం చేశారు

- కేసీఆర్, హరీష్‌లపై మహేష్ గౌడ్ ఫైర్
- ఒక్క నీటి బొట్టు కూడా వదలబోమని సీఎం రేవంత్‌రెడ్డి అనుకున్నారని.. కాబట్టే బనకచర్ల పనులు ఆగిపోయాయి
- తెలంగాణ రాష్ట్రంలో బీసీ బిల్లు చేసేటప్పుడు కవిత జైల్లో ఊచలు లెక్కపెడుతోంది
- కవిత లేఖ రాసింది బీఆర్ఎస్ నాయకురాలిగానా.. జాగృతి నాయకురాలిగానా
- కవిత బీసీల కోసం ఉద్యమం ఎక్కడ చేసింది

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

మాజీ మంత్రి హరీష్‌రావుకి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణకు నీటి వాటాను కాలరాసిందే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులు అని మండిపడ్డారు. కేసీఆర్ తెలంగాణ నీటి వాటాను ఏపీకి దారాదత్తం చేశారని ధ్వజమెత్తారు. ఒక్క నీటి బొట్టు కూడా వదలబోమని సీఎం రేవంత్‌రెడ్డి అనుకున్నారని.. కాబట్టే బనకచర్ల పనులు ఆగిపోయాయని చెప్పుకొచ్చారు. గురువారం) గాంధీభవన్‌లో మహేష్‌గౌడ్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకి - మిగతా3లో



చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# బుద్ధుని విగ్రహం ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షులు యు గణపతి



**వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 03:**
ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లి రూరల్ మండలం అంకిశెట్టిపల్లి గ్రామం వద్ద బుద్ధుని కొండపై నెలకొల్పిన బుద్ధ భగవానుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర భారతీయ అంబేద్కర్ సేన అధ్యక్షులు యు గణపతి డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన వీకోటలోని అంబేద్కర్ సర్కిల్ కూడలిలో గురువారం భారతీయ అంబేద్కర్ సేన తరపున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంకి శెట్టి పల్లి గ్రామం వద్ద బుద్ధుని కొండపై భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు పిటిఎం శివ ప్రసాద్ ఆధ్వర్యంలో గతంలో బుద్ధ భగవానుని విగ్రహాన్ని నెలకొల్పారు. బుధవారం గుర్తుతెలియని దుండగులు ఎంతో పవిత్రమైన ప్రాంతంలో నెలకొల్పిన బుద్ధుని విగ్రహం నుండి తలను వేరుచేసి ఆయన పాదాల దగ్గర పెట్టడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఆ ప్రాంతంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ధ్వంసం చేసిన దుండగులు ఈ దౌర్జన్యకాండకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సనాతన వాదిగా పేరు గాంచిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఈ సంఘటనపై ప్రత్యేక దృష్టి సారించి తమకు న్యాయం చేయాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వి దొరస్వామి, బాస్ జిల్లా అధికార ప్రతినిధి వినోద్, బాస్ ఎస్టి జిల్లా నాయకుడు బాలాజీ, అశ్వత్ నారాయణ, రాజగోపాల్, సురేంద్ర, పవన్, జగదీష్, తో పాటు పెద్ద ఎత్తున బాస్ మరియు వి సి కె పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 03:**
శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చల్లని పాలనలో పెన్షన్ రూ.4 వేలకు పెంచడం తమకు చాలాఉపయోగ కరంగా ఉందని చెబుతున్న ప్రజల ఆనందాన్ని చూడు జగన్ రెడ్డీ తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు హర్షం వ్యక్తం చేశారు. అరాచక వాది జగన్ రెడ్డిని ఓడించి, తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేనపార్టీలతో కలిసినఎన్డీయేకూటమి ప్రజా ప్రభుత్వంపగ్గాలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం 18వ వార్డు పరిధిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు లక్కమనేని మధు బాబు మరియు 52వ బూత్ కన్వీనర్ గాజుల భగత్‌లు ప్రజలకు కరపత్రాలు పంపిణి చేసి, ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన ప్రజోపయోగకార్యక్రమాల వివరాలను వివరించారు. పెద్ద కొడుకులా తమను ఆదుకుంటున్న చంద్రబాబు,పవన్ కళ్యాణ్,లోకేష్ బాబు, బొజ్జల సుధీర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ప్రజలంతా తమఆనందాన్ని పంచుకున్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు రేషన్ ఇంటివద్దకే తెచ్చి ఇస్తున్నారని, గతంలో ఎవరూ మావద్దకు వచ్చి మమ్మల్ని ఇలా పట్టించుకోలేదు అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్కమనేని మధు బాబు, డా.యం.ఉమేష్ రావు, షేక్ మహ బూబ్ బాషా, మునిరాజా యాదవ్, సయ్యద్ చాంద్ బాషా, గాజుల భగత్, వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, మహమ్మద్, బి.గిరిధర్, నూర్, భార్గవ్, రియాజ్, కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త లోకయ్యకు పార్టీ అండగా ఉంటుంది

### ఎమ్మెల్యే పిఎ చంద్రశేఖర్



**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 03:**
తెలుగుదేశంపార్టీ కార్యకర్త లోకయ్యకు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అండగా ఉంటారని ఎమ్మెల్యే పిఏ చంద్రశేఖర్ అన్నారు ఎస్ఆర్ పురం మండలం ఎన్ఆర్‌పురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త లోకయ్య చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌కు తెలిసిన వెంటనే ఎమ్మెల్యే పిఏ చంద్రశేఖర్ ద్వారా తిరుపతి సిమ్స్ హాస్పిటల్ డాక్టర్లతో మాట్లాడి లోకయ్యను సిమ్స్ ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలని సిమ్స్ వైద్యాధికారులకు తెలియజేశారు. దీనితో లోకయ్య సిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఆదేశాలతో పిఏ అనిల్ ద్వారా లోకయ్యకు పదివేల రూపాయలు సిమ్స్ హాస్పిటల్లో లోకయ్యకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా లోకయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే థామస్ సార్‌కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎన్.ఎస్.యూ.ఐ జాతీయ అధ్యక్షుడిని కలిసిన అమృత్ తేజ

**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 03:**



అన్నమయ్యజిల్లా పీలేరు ఎన్.ఎస్.యూ.ఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి "హమ్ బద్లెంగే" కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కి విచ్చేసిన ఆయనకు ఎన్. ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ గన్నవరం విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. తదుపరి వరుణ్ చౌదరి గుంటూ రులోని శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో విద్యార్థులను కలుసుకునివారితో సంభా షించారు.ఆయనవిద్యార్థులు ఎదుర్కొం టున్న సమస్యలను విన్నారు. కల్పించాలని, నూతన విద్యా విధచేయాలని, అగ్ని పథరద్దు లీకులను విధాన స్కాలర్షిప్లు ఇవ్వాలన అన్ని యూనకళాశాలలో విద్యార్ జరిపించాలని కేంద్ర ప్రభ డిమాండ్ చేశారు. క్ రాజ్యాంగహక్కు పొందడ చర్చించారు.వి న్యాయం,ప్రాతిని సమానత్వానికి మారాలో నొక్కి చెపకేవలం ప్రచారం కాదు ఇద ప్రజాస్వామ్యాన్నిక విద్యార్థులన ఉద్యమం అన.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ కుమార్, రాష్ట్ర,జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి టీడీపీ బ్రాండ్... టీడీపీకి కార్యకర్తలే బ్రాండ్

## ప్రజలకు దగ్గరగా ఉన్న వారే నాకు దగ్గరగా ఉంటారు

### కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు





**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 03:**
కుప్పం నియోజకవర్గం ఇకపై ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో కార్యకర్తలు భాగస్వాములు కావాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేటశారు. కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటి ప్రచారం కార్యక్రమ నిర్వహణపై చంద్రబాబు కేడర్‌కు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. " పొలిటికల్ గవర్నెన్స్ చేపడుతున్నాం... అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మీరు అంతా పాలుపంచుకోవాలి, నేను ప్రభుత్వ పనితో సమానంగా పార్టీ కోసం పని చేస్తున్నాను. పనులు చేయడం ఎంత ముఖ్యమో.. చేసిన పనిని చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యం. నేను మొదటి సారి కుప్పానికి వచ్చినప్పటి కంటే ఇప్పుడు ఎంతో మార్పు వచ్చింది. సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటి ప్రచార కార్యక్రమం మొదలు పెట్టాం. ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు.. దాన్ని ప్రజలకూ తెలియ చెప్పాల్సిన బాధ్యతా ఉంది. గత పాలకులు అరాచకాలు చేసి 11కు పడిపోయారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్‌కు గ్యారెంటీ అని చెప్పాం. హామీలిచ్చిన విధంగా పని చేస్తున్నామని ప్రజలకు చెప్పాలి. కార్యకర్తలు ఇంటింటి వెళ్లి ప్రచారం చేసేటప్పుడు ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దండి. గత ప్రభుత్వం పెన్షన్లల్లో కోత పెట్టింది. మనం అర్హులందరికీ పెన్షన్లు ఇస్తున్నాం. అభివృద్ధికి బ్రాండ్ టీడీపీ అయితే.. టీడీపీకి బ్రాండ్ కార్యకర్త లే. నేతలు అటూ ఇటూ మారతారు కానీ కార్యకర్తలే శాశ్వ తంగా ఉంటారు. డబుల్ సంక్షేమం చేస్తున్నాం.. ఫలితం కూడా డబుల్ గానే ఉండాలనే లక్ష్యంతో కేడర్ పని చేయా లి. కుప్పంలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులే, అవి కూడా ఏసీ బస్సు లే ఉండేలా చేస్తాం. కుప్పంలో 100 శాతం సోలార్ రూఫ్ టాప్ చేయించాలి. కుప్పానికి ఎయిర్ పోర్టు రాబోతోంది. అభివృద్ధిని అడ్డుకోవద్దు. కుప్పం అభివృద్ధికి ప్రజల సహకారం కూడా కావాలి. మల్లప్ప కొండ, నన్యాల్ వంటి వాటిని టూరిజం స్పాట్లుగా అభివృద్ధి చేస్తున్నాం. హంద్రీ-నీవా నీళ్లు వస్తున్నాయి. భవిష్యత్తులో కుప్పంలో కరవు అనేదే లేకుండా చేస్తాం. ప్రజలకు మంచి జరిగితే టీడీపీ కార్యకర్తే గుర్తుకు రావాలి." అని చంద్రబాబు చెప్పారు.

**టీడీపీ కార్యకర్తకి మంచి పేరు శాశ్వతం కావాలి**

"ప్రజలకు దగ్గరైన వారు నాకు దగ్గరగా ఉంటారు. ప్రజల్లో చెడ్డ పేరుంటే నమస్కారం పెట్టి పక్కన పెట్టేస్తాను. కుప్పంలోనే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే ఫార్ములా. టీడీపీ కుటుంబ సభ్యులకు సమాజంలో శాశ్వతంగా మంచి పేరు ఉండాలి. పార్టీ కోసం పని చేసిన వారికి.. గత ప్రభుత్వంలో ఇబ్బందులు పడ్డ వారికి ప్రయార్టీ ఇవ్వాలి. టీడీపీది పెద్ద సైన్యం. ఎవరి పరిధిలో వారు చేస్తే అద్భుతాలు సాధించగలం. రాబోయే నెల రోజుల్లో 100 శాతం ఇంటింటికి ప్రచారం చేయాలి. పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ 5-6 శాతం పెరగాలి. లీడర్ షిప్ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడతాం." అని టీడీపీ అధినేత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం చంద్రన్నకే సాధ్యం



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై03:**
రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సాధ్యమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎం లక్ష్మణ రాజు(పతి రాజు) యువనేత ఎం ప్రదీప్ రాజులు అన్నారు. గురువారం మండలంలోని శెట్టిపేట పంచాయతీ గ్రామాల్లో కూటమి ప్రభుత్వం ఒక సంవత్సరకాలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమం గురించి వివరించారు. ప్రభుత్వం చేసిన పనులు చేపట్టబోయే కార్యక్రమాలను గురించి ప్రజలకు తెలిపారు అదే విధంగా ఎలగంగనపల్లి వద్దగల యానాదుల ఇళ్ల ను పరిశీలించి, నిర్మాణాలను త్వరితన చేపట్టాలని అధికారులకు సూచించారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల వ్యక్తి అని రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్తారని ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు పగడాల హరి రాయల్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్తీక్ రాయల్ విద్యాసాగర్ నాయుడు గణేష్, వినోద్ కుమార్ రెడ్డి, మంజునాథ్ రెడ్డి, నారాయణ రాజు, నాగరాజు రెడ్డి, కాటిపేరు కుమార్ రెడ్డి, బోయకొండ శివన్న అప్పినేపల్లి రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొడ్డిపల్లి పంచాయతీకు కార్యదర్శి ఘన సన్మానం



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 03:**
అన్నమయ్యజిల్లా పీలేరుదొడ్డిపల్లి పంచా యితీ కార్యదర్శిగా సెక్పుతుల్లా బాధ్యత లు స్వీకరించిన సందర్భంగా పీలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషోర్ నాయుడు తదితరులు నూతనకార్యదర్శిని సత్కరిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య, మురుగు పారుదల వ్యవససమస్యలుతలెత్తకుండా చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు, బాలచందర్, శ్రీని వాసులు, నాగరాజా, శేఖర నాయుడు, అది నారాయణ రెడ్డి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కిరాత వైష్ణవిగా అమ్మవారు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జులై 03:**
చౌడేపల్లిమండలం పుదీపట్ల గ్రామంలో వెలి సిన స్వయంభు శ్రీవైష్ణవిదేవి ఆల యంలో వారాహి నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజున అమ్మవారు శ్రీకిరాత వైష్ణవిగా దర్శనమి చ్చారు. అమ్మవారిని దర్శించుకున్న వారికి ప్రయోగ బాధలు, దుష్ట గ్రహ పీడ నిర్మూలన కలుగును అలాగే ఆలయంలో ఉన్న నాగభైరవ స్వామికి అష్టమి సందర్భంగా విశేష పూజలు జరిగాయి, ఉదయాన్నే ఆలయ అర్చకురాలు శ్రావణి పంచామృత అభిషేకం చేశారు. చుట్టు పక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉభయదారులుగా బిల్లేరుకు చెందిన భార్గవిగా వ్యవహరించారు.

## శ్రీ చైతన్య స్కూల్లో గ్రీన్ ఇండియా మిషన్

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 03:**



శ్రీకాళహస్తిపట్టణంలోని జయరాంరావు వీధిలో ఉన్న శ్రీచైతన్య స్కూల్లో గ్రీన్ ఇండియా మిషన్ ప్రోగ్రామ్ పేరుతో విద్యార్థుల చేత స్కూల్ ప్రాంగణంలో గురువారం మొక్కలునాటించే కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా గొ గ్రీన్ క్లీన్ ఇండియా అనే అంశం పై విద్యార్థుల కు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ సుకన్య తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుకన్య మాట్లాడుతూ పిల్లలకి పర్యావరణ మార్పులను ఎదురుకునేందుకు వాతావ రణంలో కార్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు ఇది సహా యపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుధాకర్, డీన్ రమేష్, ప్రైమరీ ఇంచార్జ మాధవి లత,ప్రీ ప్రైమరీ ఇంచార్జ గౌరీ,ఏవో శివ కృష్ణ,అర్చన పాల్గొని విజయవంతం చేశారు.

## ఎస్ఆర్ పురం మండలంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన గంధమనేని



**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 03:**
ఎస్ఆర్ పురంమండలం చొక్కామడుగు గ్రామంలో గురువారంఉదయం సుపరిపా లనకు తొలి అడుగు కార్యక్రమాన్ని ఎస్ ఆర్ పురంమండల పార్టీ అధ్యక్షుడు గంధ మనేని జయశంకర్ నాయుడు ప్రారంభించారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఆదేశాలతో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం అధి కారంలోకి వచ్చి సంవత్సరం పూర్తిలో ఏ ఏ సంక్షేమ పథకాలు వచ్చాయి అని ప్రతి ఇంటి వద్ద గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండలపార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన ఒక సంవత్సరంలో తల్లికి వందనం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు దీపం పథకం యువతకు ఉద్యోగాల రైతు సంక్షేమం అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ రాయలసీమకు నవోదయం కర్నూలు హైకోర్టు బెంచి అసెంబ్లీలో తీర్మానం 3873 కోట్లతో హంద్రీనీవా ప్రాజెక్టుకు పనులు ఆరు లక్షల మూడు ఎకరాలకు నీరు ఓర్వకల్లు కొప్పర్తి పారిశ్రామిక, వాడలు డ్రిప్ ఇరిగేషన్ వంటి అనేక కార్యక్రమాల ను, తెలుగుదేశ ప్రభుత్వం చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధమనేని రాజశేఖర్ నాయుడు గంగాధర నియోజ కవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు, బాలాజీ నాయుడుమండల ఉపాధ్యక్షుడు నిరం జన్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు హేమాద్రి యాదవ్ పైనేని మురళి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటాచలం, కే యం రవి, యువత ప్రధాన కార్యదర్శి బాబు మాజీ సర్పంచ్ కుప్పయ్య, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నాగరాజు,బూత్ కన్వీ నర్ గజేంద్ర, మారయ్య అరుణ్, మాధవ, చిన్నబ్బరాజు, ధనరాజ్ దివాకర్ జ్యోతిష్ గణేష్ గోపి నోమేష్ రెడ్డి, మునిరత్నం రెడ్డి, విజయ్ రెడ్డి వెంకటేష్,రవి నాయుడు, మభు బాషా, దాము, రమేష్, వెంకటేష్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి : యూటీఎఫ్



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జులై 03:**
చౌడేపల్లిమండల పరిధిలో బదిలీలు పొందిన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో మండలవిద్యాశాఖ అధికారులకు వినతిపత్రాన్ని అందించారు. మండల పరిధిలో బదిలీలు పొందిన ఉపాధ్యాయులకు పూర్తి నెల(జూన్)జీతం పెట్టాలన్నారు. మూడు నెలలకు ఒకసారి కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా 2024 /25 ఆర్థిక సంవత్సరంకు సంబంధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల ఐటీ షెడ్యూలను అందజేయాలన్నారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఎల్పిసి ఎస్సార్లు అందజేయాలన్నారు. డిఎస్సీ 2008 ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్లకు సంబంధించి అదేవిధంగా ఎస్ఆర్లు అప్డేట్ చేయడం గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.వీటితోపాటు ఏకోపాధ్యాయ పాఠశాలల ఉపాధ్యాయుల సెలవు పై వెళ్ళినప్పుడు డిప్యూటేషన్ గురించి పరిష్కరించాలని యూత్ మండల అధ్యక్షుడు సహదేవ సంఘనాయకులు ఎంఈఓ కేశవరెడ్డి తిరుమలమ్మలకు విన తిపత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే రైతుల సంక్షేమం

**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 03:**



అన్నమయ్యజిల్లా పీలేరు కూటమి ప్రభుత్వముతోనే రైతుల సంక్షేమమని కూటమినేతలు తెలిపారు. పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సూచనల మేరకు సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని పీలేరు మండలం ఎర్రగుంటపల్లిలో రెండో రోజు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. లబ్ధిపొందాలంటే కౌలు గుర్తింపుకార్డు పొందాలని సూచించారు. ఈ ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండలప్రధాన కార్యదర్శి పశువు లేటిలక్ష్మీకర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

Cell: 9440352030 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు

-మొదటిపేజీ తరువాయి

డిజిటల్ నెర్వ్ సెంటర్‌ని ప్రారంభించారు. అనంతరం మీడియాతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. నీతిమాలిన వాళ్లు, రౌడీలు రాజకీయాల్లో ఉన్నారని సీఎం చంద్రబాబు విమర్శిం చారు. చిల్లిగవ్వ కూడా ఖర్చు చేయని వాళ్లు తమ ప్రభుత్వం గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దోచుకోవడమే తప్ప ఇవ్వడం తెలియని వాళ్లతో రాజకీయాలు చేయాల్సి వస్తోం దని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలను మీరు ఆదుకోకపోగా.. పనిచేస్తున్న తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పనులు తాత్కాలికం.. చేసిన పనులే శాశ్వతమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. తానెప్పుడూ తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేయలేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**బనకచర్ల ప్రాజెక్ట్‌పై సీఎం క్లారిటీ...**

బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ నష్టం లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే రెండు తెలుగు రాష్ట్రాలు బాగుపడతాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రాజెక్ట్‌లని తానెప్పుడూ వ్యతిరేకించలేదని క్లారిటీ ఇచ్చారు. నీటి సమస్య పరిష్కారమైతే తెలుగువారు బాగుపడతారని ఉద్ఘాటించారు. రైతులను అన్నివిధాలా ఆదుకునే ప్రభుత్వం తమదని వెల్లడించారు. తమ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని చెప్పుకొచ్చారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చామని స్పష్టం చేశారు. అనర్హులకు పెన్షన్ తీసేస్తే వైసీపీ నేతలు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు సీఎం చంద్రబాబు.

**మామిడి రైతుల కష్టాలపై సమీక్ష..**

అలాగే.. మామిడి రైతుల కష్టాలపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. దిగుబడి పెరిగినందుకే మామిడి ధర తగ్గిందని తెలిపారు. రైతులను ఆదుకుంటాం, కేంద్ర



ప్రభుత్వ సాయం కూడా తీసుకుంటామని అన్నారు. మామిడి రైతులకు తాము చేసినంత సాయం గతంలో ఎవరైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. శవ రాజకీయాలు చేసే వారు మామిడి రైతులపై ప్రేమ కురిపిస్తున్నారని అన్నారు. రైతుల ఇబ్బందులను తాము పరిష్కరిస్తామని.. రైతులకూ తమపై నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. మామిడి రైతుల గురించి.. వ్యవసాయం, హార్టీకల్చర్ గురించి ఏ మాత్రం పట్టించుకోని వారు ఇప్పుడు మాట్లాడతారా, మైక్రో సబ్సిడీలిచ్చారా అని ప్రశ్నించారు. హంద్రీనీవా పనులను తామే చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ ఏడాదిలోనే రూ.3980 కోట్లు ఖర్చు పెడుతున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయంలో లాభాలు వస్తాయని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇంటర్నేషనల్ మార్కెటింగ్‌పై చర్చిస్తున్నామని అన్నారు. మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటలను సాగు చేయాలని సూచించారు. ప్రపంచంలో ఆహారపు అలవాట్లు మారాయని చెప్పుకొచ్చారు. ఏ పంట వేస్తే లాభదాయకమో కూడా ఆలోచిస్తున్నామని అన్నారు. తమిళనాడులో లేని ఫుడ్ ప్రాసెసింగ్ ఏపీలో ఉందని ఉద్ఘాటించారు. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా ఇంటింటికీ వెళ్తున్నామని వెల్లడించారు సీఎం చంద్రబాబు.

**వైద్య రికార్డులు డిజిటలైజ్ చేస్తాం..**

ఏపీలోనే తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్‌ని కుప్పంలో ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు తెలిపారు. టాటా సంస్థ సహకారంలో వ్యక్తిగత వైద్య రికార్డులను డిజిటలైజ్ చేసేలా డీజీ నెర్వ్ సెంటర్ కార్యకలాపాలు చేపడుతున్నామని తెలిపారు. కుప్పంలోని 13 ప్రాథమిక వైద్యా ఆరోగ్య కేంద్రాల్లో డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు ప్రారంభిస్తామని చెప్పారు. డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఏరియా ఆస్పత్రి పీహెచ్‌సీలు - 13, విలేజ్ హెల్త్ సెంటర్లు- 92లని అనుసంధానం చేస్తున్నామని వెల్లడించారు. వ్యక్తిగత వైద్య రికార్డుల ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉండేలా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు ప్రారంభించామని పేర్కొన్నారు. సకాలంలో రోగనిర్ధారణ, వైద్య నిపుణుల అపాయింట్‌మెంట్, వ్యక్తిగత కౌన్సెలింగ్ తదితర సేవలను డిజిటల్ నెర్వ్ సెంటర్ అందించనుందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. వర్చువల్ విధానంలోనూ రోగికి వైద్య నిపుణులను అందుబాటులోకి తీసుకువచ్చి చికిత్స అందించే వెసులుబాటును తీసుకువస్తామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం సేవలు, ప్రైవేటు ఆస్పత్రులతో అనుసంధానం కూడా నెర్వ్ సెంటర్ ద్వారా చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నామని వెల్లడించారు. రోగనిర్ధారణ, ఆరోగ్య సేవలు, స్క్రీనింగ్ టెస్టులు, తదుపరి ఫాలో అప్ ఉండేలా డీజీ నెర్వ్ సెంటర్ సేవలు ఉంటాయని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రజా ఆరోగ్యానికి సంబంధించి అన్ని వివరాలను ఒక్క చోట చేర్చేలా డిజినెర్వ్ సెంటర్ పనిచేస్తుందని వివరించారు. మొదటి దశలో కుప్పం, రెండో దశలో చిత్తూరు జిల్లాలోని అన్ని ప్రాంతాలకు డిజిటల్ నెర్వ్ సెంటర్ విస్తరిస్తున్నామని చెప్పుకొచ్చారు. మూడో దశలో ఏపీవ్యాప్తంగా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలను విస్తరించేలా ప్రణాళిక చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# తెలంగాణ నీటి వాటాను ఏపీకి దారాదత్తం చేశారు

-మొదటిపేజీ తరువాయి

మహేష్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ బిల్లు చేసేటప్పుడు కవిత జైల్లో ఊచలు లెక్కపెడుతోందని విమర్శించారు. కవిత లేఖ రాసింది బీఆర్ఎస్ నాయకురాలిగానా.. జాగృతి నాయకురాలిగానా అని ప్రశ్నల వర్షం కురిపించారు. పదేళ్లు బీసీలకు కేసీఆర్ చేసింది ఏంటని నిలదీశారు. బీసీల రిజర్వేషన్లు తగ్గించింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. కవిత ఇప్పటిదాకా బీసీల కోసం ఒక్కమాట అయినా మాట్లాడారా అని నిలదీశారు. రాజకీయ శూన్యంలో ఉన్న కవిత.. తన ఉనికి కోసమే మాట్లాడుతోందని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌తో ఆస్తి పంపకాల వాటా కోసమే కవిత తమ ప్రభుత్వం గురించి మాట్లాడుతోందని విమర్శించారు. కవిత బీసీల కోసం ఉద్యమం ఎక్కడ చేసిందని మహేష్ గౌడ్ ప్రశ్నించారు.

**బీజేపీకి మహేష్ గౌడ్ కౌంటర్**

బీజేపీకి మహేష్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బీజేపీ తెలంగాణ అధ్యక్ష పదవి కోసం బీసీ నాయకుడు దొరకలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అనేకమందికి అవకాశాలు ఇచ్చామని స్పష్టం చేశారు. మైనార్టీలకు త్వరలోనే అవకాశం ఇస్తామని మహేష్ గౌడ్ హామీ ఇచ్చారు.



**కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిపై మహేష్ గౌడ్ సీరియస్**

కాంగ్రెస్ పార్టీలో కోవర్టులు ఉన్నారని ఆ పార్టీ ఎమ్మెల్యే అనిరుధ్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సీరియస్ అయ్యారు. అనిరుధ్ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. ఆధారాలు లేకుండా మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. క్రమశిక్షణ విషయంలో సీరియస్‌గా ఉంటామని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

**రేపటి సభకు సామాజిక న్యాయ సమరభేరిగా**

**నామకరణం చేశాం: మహేష్ గౌడ్**

రేపటి సభకు సామాజిక న్యాయ సమరభేరిగా నామకరణం చేశామని మహేష్ గౌడ్ తెలిపారు. ఈరోజు (గురువారం) సాయంత్రం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే హైదరాబాద్‌కి వస్తున్నారని చెప్పారు. రేపు (శుక్రవారం) పీఏసీ సమావేశంలో ఖర్గే పాల్గొంటారని అన్నారు. శుక్రవారం సాయంత్రం ఎల్బీ స్టేడియంలో గ్రామ అధ్యక్షుల సమావేశాల్లో ఖర్గే పాల్గొంటారని చెప్పుకొచ్చారు. రేపటి సమావేశంలో పలువురు గ్రామ, జిల్లా కమిటీల అధ్యక్షులకు మాట్లాడే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గం నుంచి 500 మంది కాంగ్రెస్ నేతలు శుక్రవారం ఎల్బీ స్టేడియానికి వస్తారని మహేష్ గౌడ్ వెల్లడించారు.

కాగా..గురువారం సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్‌కి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే రానున్నారు. తాజ్ డెక్కన్ హెూటల్‌లో ఖర్గే బస చేయనున్నారు. రేపు(శుక్రవారం) ఉదయం 10:30కి గాంధీ భవన్‌లో పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సమావేశం జరుగనుంది. 12 గంటలకు పీసీసీ ఎగ్జిక్యూటివ్స్ సమావేశంలో ఖర్గే పాల్గొననున్నారు. రాష్ట్ర రాజకీయాలు, స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ వ్యూహాలపై చర్చించనున్నారు. సాయంత్రం %బాదీ% స్టేడియంలో గ్రామ అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొననున్నారు.

# జనవరి 28 నుంచి తెలంగాణ కుంభమేళ

**వరంగల్ :** ములుగు జిల్లాలో కొలువుదీరిన మేడారం సమ్మక్క, సారలమ్మపై భక్తులకు ఎంతో విశ్వాసం. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఇక్కడ జరుగుతుంది. తాడ్వాయి మండల పరిధిలోని మేడారంలో ప్రతి రెండేళ్లకోసారి ఈ మహా జాతర నిర్వహిస్తారు. అయితే వచ్చే ఏడాది(2026)లో నిర్వహించే మహా జాతరకు సంబంధించి పూజారులు కీలక ప్రకటన విడుదల చేశారు. జాతర తేదీలను ప్రకటించారు.

2026 జనవరి 28 బుధవారం సాయంత్రం 6 గంటలకు సారలమ్మ అమ్మవారు గద్దెకు విచ్చేస్తారు. గోవింద రాజు, పగిడిద్ద రాజులు గద్దెలకు చేరుకుంటారు. 2026 జనవరి 29 గురువారం సాయంత్రం 6 గంటలకు సమ్మక్క అమ్మవారు గద్దెకు విచ్చేస్తారు. 2026 జనవరి 30 శుక్రవారం భక్తులు తమ మొక్కుబడులను సమర్పించుకునే ప్రత్యేక దినంగా ఉంటుంది. 2026 జనవరి 31 శనివారం సాయంత్రం 6 గంటలకు అమ్మవార్లు వనప్రవేశం తో జాతర ముగింపు ఘట్టం పూర్తవుతుందని పూజారులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ మేడారం జాతరలో ముఖ్యమైన ఘట్టం.. పగిడిద్దరాజును తీసుకురావడం. పగిడిద్దరాజును గిరిజన సంస్కృతి, సంప్రదాయాలతో మేడారానికి తీసుకువస్తారు. జాతరలో పగిడిద్దరాజుది ప్రత్యేక స్థానం. మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని పూనుగొండ్లలో జాతరకు ఒకరోజు ముందు పగిడిద్దరాజును పెళ్లికొడుకును చేస్తారు. ఆ తర్వాత మరునాడు ఆలయానికి చేరుకొని, బలి, ప్రత్యేక పూజలు చేస్తారు. కొత్త దుస్తులతో పగిడిద్ద రాజును సిద్ధం చేసి మేడారానికి బయలుదేరుతారు. సాయంత్రానికి మేడారం చేరుకుంటారు. పగిడిద్దరాజును తీసుకొచ్చిన విషయాన్ని.. సమ్మక్క పూజారులకు కబురు పంపిస్తారు. అప్పటికే జాతర కోసం.. ఉదయం సమ్మక్క ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. కుండ రూపంలో ఉన్న సమ్మక్కను అలంకరిస్తారు. ఆ తర్వాత.. పగిడిద్ద రాజుకు ఆహ్వానం ఇస్తారు. వారిద్దరినీ ఎదురుదెరుగా కూర్చొబెట్టి.. వాయనం ఇచ్చిపుచ్చుకుని.. వివాహం పూర్తి చేస్తారు. పగిడిద్ద రాజును సారలమ్మ గద్దెల వద్దకు తీసుకుని పోతారు. అదే రోజు సారలమ్మకు కన్నేపల్లిలో ఉదయమే రెండు మూడు గంటలపాటు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం అక్కడ నుంచి మేడారం తీసుకువస్తారు. గద్దెల నుంచి ఈ ప్రాంతం మూడు



కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. సారలమ్మ గద్దెకు చేరుకునే రోజే తండ్రి పగిడిద్దరాజు ప్రత్యక్షం అవుతాడు. సారలమ్మ భర్త గోవిందరాజును సైతం.. ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామం నుంచి తీసుకువస్తారు. గ్రామస్తులంతా గోవిందరాజును తీసుకుని ఊరేగింపుగా మేడారానికి వస్తారు. ఒకే రోజు సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులస్వామి గద్దెలపైకి చేరుకుంటారు. ఆ తర్వాత చిలుకలగుట్ట నుంచి సమ్మక్కను తీసుకుని వస్తారు. అధికార లాంఛనాలతో పోలీసుల తుపాకీ కాల్పుల గౌరవ వందనం, ఎదురుకోళ్ల ఘట్టంతో సమ్మక్కను ఆహ్వానిస్తారు. అయితే మేడారానికి ఈశాన్యంలో ఉన్న చిలకలగుట్టపై నారచెట్టుకింద ఉన్న కుంకుమ భరిణె రూపంలోని సమ్మక్క ఉంటుంది. ఆమెను కుంకుమ భరిణే రూపంలో పూజారులు తీసుకొస్తారు. అనంతరం గద్దెపై ప్రతిష్టిస్తారు. మేడారం జాతర మె?త్తానికి ఇదే కీలక ఘట్టం. ఈ తంతు తర్వాత ఉత్సవ మూర్తులంతా గద్దెలపై కొలువై మూడో రోజు భక్తులకు దర్శనం ఇస్తారు. అమ్మవార్లకు భక్తులు మొక్కులు సమర్పించుకుంటారు. జాతరలో చివరి రోజున దేవతలను మళ్లీ వనంలోకి పంపిస్తారు. దేవతలు.. వనప్రవేశం చేయడంతో.. మేడారం మహాజాతర పరిపూర్ణం అవుతుంది. ఈ మేడారం జాతరకు ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తుంది. జాతర తేదీలు ఖరారైన తర్వాత? ప్రభుత్వాధికారులు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి నిర్వహణ కార్యక్రమాలపై మాస్టర్ ప్లాన్ రూపొందిస్తారు. కోట్లాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి? పకడ్బందీ ఏర్పాట్లు చేస్తారు. జంపన్న వాగుతో పాటు పరిసర ప్రాంతాల్లో భక్తుల కోసం మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తారు. ముఖ్యంగా శానిటేషన్ కోసం భారీగా సిబ్బందిని రంగంలోకి దించుతారు. భక్తుల రాకపోకల కోసం కూడా భారీగా ఆర్టీసీ బస్సులను అందుబాటులో ఉంచుతారు. హైదరాబాద్, వరంగల్ తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పలు బస్ స్టేషన్ల నుంచి ఈ జాతరకు వెళ్లేందుకు బస్సులను ఏర్పాటు చేస్తారు.

## 'కేసీఆర్ మాట్లాడితే నేను మాట్లాడతా.. వారితో సంబంధం లేదు'



-మొదటిపేజీ తరువాయి

కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు.

' హరీష్‌రావు ఉత్తి ఎమ్మెల్యే, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కాదు. అసెంబ్లీకి ప్రతిపక్ష నేత వచ్చి మా తప్పు ఒప్పులను చెప్పాలి. కేసీఆర్ సలహాలు ఇస్తే స్వీకరిస్తాం. తప్పులను చూపిస్తే సరిదిద్దుకుంటాం. కేసీఆర్‌తోనే లెక్క.. హరీష్‌రావు ఎవరో నాకు తెలీదు. ఫోన్ ట్యాపింగ్ చేసింది హరీష్‌రావు, కేటీఆర్‌లు,. కేసీఆర్ చుట్టూ ఉంటూ కేసీఆర్‌కు చెప్పి ఫోన్ ట్యాపింగ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్‌రావు, కేటీఆర్‌లు కీలకం' అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు.

## పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు.

ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

**హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్..**

తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని తాజ్ కృష్ణ హెూటల్‌కు ఖర్గే చేరుకున్నారు. అయితే మంత్రి పదవి ఆశించి భంగపడ్డ పలువురు ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ కానున్నారు. అందుకోసం వారికి ఖర్గే అపాయింట్‌మెంట్ ఇచ్చారు. కాగా, ఆది శ్రీనివాస్, బాలు నాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు ఇప్పటికే తాజ్ కృష్ణా హెూటల్‌కు చేరుకున్నారు. అలాగే తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య సైతం ఖార్గేతో భేటీ కానున్నారు. జులై 4వ తేదీన నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో భారీ సభ జరగనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆ సందర్భంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్యాడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీగా కేడర్‌ను ఈ సభకు తరలించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు శుక్రవారం జరగనున్న ఈ సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది

## లోకల్ బాడీ ఎన్నికలకు రెడీ

-మొదటిపేజీ తరువాయి

అధికార కాంగ్రెస్ పార్టీ సన్నద్ధం అవుతోంది.ఎప్పుడు ఏ ఎన్నికలు జరిగినా సత్తా చాటి మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఆ మేరకు క్షేత్రస్థాయిలో ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని, కార్యక ర్తలను పార్టీ పెద్దలు అప్రమత్తం చేస్తున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పార్టీ నా యకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. అన్ని స్థానాల్లో పార్టీ జెండా ఎగురవేయాలని, ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని నిర్ణయించారుఈ మేరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి గ్రామస్థాయి నుంచి కార్యకర్తలను ఖర్గే సభకు తరలించేందుకు నాయకులు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే పీసీసీ ఇంచార్జి లుజిల్లాల్లో పర్యటించి ఈనెల 4న జరిగే సభ పై దిశా నిర్దేశం చేశారు. పార్టీని ఉమ్మడి జిల్లా పరిధిలోని కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలో మరింత బలోపేతం చేయడంతో పాటు నిర్మాణం చేసే దిశగా పిసిసి అడుగులు వేస్తున్న క్రమంలో జిల్లాలో పార్టీ పదవులు ఆశిస్తున్న నేతలు కార్యకర్తలను తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఖర్గే సభకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కదిలి వచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. ఇటీవల పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మన జిల్లాకి చెందిన నేతలు తమకు కేటాయించిన జిల్లాలో పర్యటించడమే కాకుండా తమ ప్రాంత పరిధి నుండి కార్యకర్తలను తరలించే దిశగా ప్రయత్నిస్తున్నారు. కరీంనగర్ జిల్లాకు సంబంధించి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో రెండు రోజులుగా పార్టీ సమావేశాలు జరుగుతున్నాయి.సభకు ఇక్కడి నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ ఇక్కడే మకాం వేసి కార్యకర్తలను సభకు సన్నద్ధం చేస్తున్నారు. సుడా చైర్మన్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అర్బన్ ప్రాంతం నుండి నాయకులతో సమావేశమయ్యారు. పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు కూడా పార్లమెంట్ పరిధిలోని నాయకులతో సమావేశమయ్యారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ సమావేశంలో పాల్గొని ఖర్గే సభకు కావలసిన ఏర్పాట్లకు హామీ ఇచ్చారు. మొత్తంగా ఖర్గే సభ అనంతరం గ్రామస్థాయిలో కార్యకర్తలు, నాయకులు రెట్టింపు పని చేసేందుకు సిద్ధం చేయాలని పార్టీనిర్ణయించింది.

## మీ సేవలో మరిన్ని సేవలు

**హైదరాబాద్ :** తెలంగాణ సర్కార్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. మీసేవా ద్వారా మరో రెండు సరికొత్త సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. మ్యారేజ్ సర్టిఫికేట్ తో పాటు మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్ ను మీసేవా ద్వారా పొందే అవకాశాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది.డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణ సర్కార్ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో మీ–సేవా కేంద్రాల ద్వారా వివాహ రిజిస్ట్రేషన్‌తో పాటు భూముల మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. జూన్ 30వ తేదీ నుంచే ఈ 2 కొత్త సేవల కోసం స్లాట్ బుకింగ్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. గతంలో మ్యారేజీ సర్టిఫికెట్ ను సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ వద్దకు వెళ్లి అప్లికేషన్ చేసుకోవాల్సి వచ్చేది. ప్రస్తుతం ఆ సమస్య లేకుండా నేరుగా మీసేవా ద్వారానే అప్లయ్ చేసుకోవచ్చు.తాజా సేవల్లో భాగంగా?. మ్యారేజ్ సర్టిఫికేట్ పొందడానికి రూ. 200 రుసుముతో మీసేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవచ్చు. ఆ తర్వాత వధూ వరుల మ్యారేజీ ఫోటోలు, ఆధార్ కార్డులు, వయస్సు ధ్రువీకరణ పత్రాలు, ముగ్గురు సాక్షుల ఆధార్ వివరాలు తప్పనిసరిగా సమర్పించాలి. ఈ పత్రాలన్నీ అప్‌లోడ్ చేసి వాటిని పరిశీలించిన తర్వాత అధికారులు వివాహ ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేస్తారు.మరోవైపు ల్యాండ్ మార్కెట్ వాల్యూకి సంబంధించిన సేవలను కూడా మీసేవా ద్వారా పొందవచ్చు. దరఖాస్తులో జిల్లా, గ్రామం వంటి వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తులను సంబంధిత సబ్– రిజిస్ట్రార్ కార్యాలయం 24 గంటల్లోనే పరిశీలించి మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్‌ను జారీ చేస్తారు.

# కుప్పంలోని డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రపంచానికే నమూనా

**వైద్యారోగ్య రంగంలో డిజిటల్ నెర్వ్ సెంటర్ గేమ్ ఛేంజర్**
**గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పంలో టాటా డిజినెర్వ్ సెంటర్**
**రోగుల వ్యక్తిగత వివరాలను డిజిటల్‌గా నిర్వహించేలా డిజి నెర్వ్ కేంద్రం**
**కుప్పం ఏరియా ఆస్పత్రిలో రాష్ట్రంలో తొలి కేంద్రాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 3:**
రోగుల వైద్య రికార్డులను అస్పత్రులు, ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలతో అనుసంధానం చేసే తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్ కుప్పంలో ఆవిష్కృతమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్ ను కుప్పం ఏరియా ఆస్పత్రిలో ఆవిష్కరించారు. పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఈ డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా రోగుల వైద్య రికార్డులను ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో అనుసంధానించారు. వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలోని 13 ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలను డిజినెర్వ్ సెంటర్ తో అనుసంధానించారు. అనంతరం పీహెచ్సీలకు చెందిన హెల్త్ ఆఫీసర్లతో వర్చువల్ గా చంద్రబాబు సంభాషించారు. వైద్య సేవల్ని మరింత విస్తృతం చేసేందుకు వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులకు సూచనలు జారీ చేశారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ ”రెండో దశలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అనుసంధానిస్తాం. ఆ తదుపరి దశలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తాం. ఆయుష్మాన్ భారత్ తో పాటు ఎన్టీఆర్ వైద్య సేవ పథకాన్ని కూడా సమన్వయం చేస్తాం. వ్యక్తుల హెల్త్ హిస్టరీని డిజిటలైజ్ చేయడంతోపాటు.. మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రణాళికలు చేస్తున్నాం. కుప్పంలో అమలు చేస్తున్న డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రపంచానికే నమూనాగా మారుతుంది. డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా వైద్య రంగంలో అత్యుత్తమ సాంకేతికతను కూడా సమన్వయం చేస్తాం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి ఆధునిక పరిజ్ఞానాన్ని కూడా దీనికి అనుసంధానిస్తాం. డిజినెర్వ్ సెంటర్ తో ఏఎన్ఎంలు, అంగన్వాడీలతోనూ అనుసంధానం చేయాలి.“ అని సీఎం అన్నారు.

**టెక్నాలజీతో వైద్య ఖర్చులు తగ్గించండి**
ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వైద్య ఖర్చులు తగ్గించేలా చూడాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. బడ్జెట్లో వైద్యారోగ్యానికి రూ.19 వేల కోట్ల వ్యయం అవుతోందని టెక్నాలజీ వినియోగం ద్వారా దీన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని అన్నారు. “డేటా లేక్ ద్వారా, డేటా కలెక్షన్ ద్వారా వ్యక్తులకు అందించాల్సిన చికిత్సకు అవసరమైన ఔషధాలను కూడా అందించొచ్చు. ప్రివెంటివ్ హెల్త్, రియల్ టైమ్ మోనిటరింగ్ లాంటి అంశాలను పరిశీలించాలి. కాస్ట్ ఎఫెక్టివ్ వేరబుల్స్ ద్వారా గర్భిణుల ఆరోగ్యాన్ని కూడా నిరంతరం తనిఖీ చేసేలా కార్యాచరణ చేపట్టండి. మొబైల్ మెడికల్ యూనిట్స్ ద్వారా ప్రతీ మూడు నెలలకూ రక్త పరీక్షలు నిర్వహించాలి.” అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

**దశలవారీగా రాష్ట్రంలో డిజినెర్వ్ సెంటర్ సేవలు**
కుప్పం నియోజకవర్గంలో ఏర్పాటైన రాష్ట్రంలోని తొలి డిజినెర్వ్ సెంటర్ ద్వారా రోగులకు వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఆస్పత్రులు, ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలు అనుసంధానం అయ్యాయి. టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పంలోని 13 ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాల నుంచి డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు ప్రజలు వినియోగించుకోనున్నారు. డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఏరియా ఆస్పత్రి- 13 పీహెచ్సీలు, 92 విలేజ్ హెల్త్ సెంటర్లను అనుసంధానించారు. వ్యక్తిగత వైద్య రికార్డుల ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉండేలా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు అందించనుంది. సకాలంలో రోగ నిర్ధారణ, వైద్య నిపుణుల అప్పాయింట్మెంట్, వ్యక్తిగత కౌన్సిలింగ్ తదితర సేవల్ని డిజిటల్ నెర్వ్ సెంటర్ అందించనుంది. వర్చువల్ విధానంలోనూ రోగికి వైద్య నిపుణుల్ని అందుబాటులోకి తీసుకువచ్చి చికిత్స అందించే వెసులుబాటు కలుగనుంది. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం సేవలు, ప్రైవేటు ఆస్పత్రులతో అనుసంధానం కూడా నెర్వ్ సెంటర్ ద్వారా చేసుకునేందుకు అవకాశం ఏర్పడింది. రోగనిర్ధారణ, ఆరోగ్య సేవలు, స్క్రీనింగ్ టెస్టులు, తదుపరి అంశాలు కూడా ఫాలో అప్ ఉండేలా డిజి నెర్వ్ సెంటర్ ద్వారా రోగులకు సేవలు అందుతాయి. ప్రజారోగ్యానికి సంబంధించి అన్ని వివరాలను ఒక్క చోట చేర్చేలా డిజి నెర్వ్ సెంటర్ తొలివిడతగా కుప్పంలోనూ, రెండో దశలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలను విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలను అందుబాటులోకి ప్రణాళిక రూపొందించారు.

## ఉద్యోగ నైపుణ్యాలను అందిపుచ్చుకోండి...



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 03:**
ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న తర్వాత ఉద్యోగాలు సంపాదించడానికి అవసరమై న నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి చిదంబరం విద్యార్థులకు సూచించారు. కుప్పం ఏరియాడెవలప్మెంట్ అథారిటీ వారి ఆధ్వర్యంలో వన్ మిలియ న్ వన్ మిలియన్ అనే సంస్థ ద్వారా విద్యార్థులకు అవసరమైన ఉద్యోగ నైపుణ్యాల పై గురువారం కళాశాల ఆవరణలో శిక్షణ అందించారు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ. విద్యార్థులు మార్కులతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించు కుంటేనే ఈ రోజుల్లో ఉద్యోగాలు సాధించే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా వన్ మిలియన్ వన్ బిలియ న్ సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు మూడు గంటల పాటు ఉచితంగా ఉద్యోగ నైపుణ్యాలపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వి నారాయణమూర్తి, ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ సి రాజ్యలక్ష్మి,ఐక్యూఏసీ కోఆర్డి నేటర్ ప్రదీప్ కుమార్,అధ్యాపకులు డాక్టర్ కె. మాధవి,డాక్టర్ చంద్రబాబు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 03:**
శ్రీకాళహస్తి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజాసమస్యలుతెలుసుకున్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి . ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వార్డుప్రజలు దుశ్యాలతో సన్మానించి పూలవర్షంతో స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మంచిని వివరిస్తూ చేయబోయేమంచిని ప్రజలకు తెలియజేసిన ఎమ్మెల్యే. కూటమిప్రభుత్వం వచ్చిన తరువాత శ్రీకాళహస్తి పట్టణం నందులా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయడంతో శ్రీకాళహస్తిలో రౌడీయిజంలేకుండా ఉందని తెలిపిన ప్రజలు. ఈ కార్యక్రమంలో అబ్జర్వ్ అంకయ్య చౌదరి, పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి కంటా రమేష్, యూనిట్ శ్రీనివాస్ రెడ్డి, చెంచయ్య నాయుడు, కాసారం రమేష్, దుర్గా, ప్రతాప్, షేకర్ అల్లి, సుబ్బయ్య, గోపినాథ్, రుకేష్, షఫీ, గోపి, యస్వంత్, అర్ముగం, జయప్రకాశ్, అధికారులు పాల్గొన్నారు.

## మెగా లోక్ అదాలత్ విజయవంతం చేయండి
## 12వ అదనపు జిల్లా : జడ్జ్ శ్రీనివాస్ నాయక్

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 03:**



శ్రీకాళహస్తి రాబోవు శనివారం జూలై 5న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కచ్చిదారులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళ హస్తి 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్‌నాయక్, పోలీసులు, న్యాయవాదుల సమావేశంలో తెలిపారు. అలాగే అన్నిశాఖ అధికారులకపై కార్యక్రమం ఉపయోగించుకోవాలని ఆదేశాలు అందించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా జూలై 5వ తేదీ లోక్‌అదాలత్ నిర్వహించడం జరుగుతుంద న్నారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్, బ్యాంకు శాఖలకు సంబంధించి ప్రీ లిటికేషన్ కేసులు తదితర కేసులు రాజీ చేసుకోవచ్చన్నారు.ఈ అవకాశాన్ని కచ్చి దారులు సద్వినియం చేసుకోవాలని కోరారు. ఈ లోక్ అదాలత్‌లో సమస్యలు పరి ష్కరించుకుంటే సమస్య పూర్తి కావడంతో పాటు అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉండదని తెలిపారు. జూలై 5వ తేదీ ఉదయం 9 గంటల నుండి 5 గంటలవరకు జరిగే ఈ లోక్‌అదాలత్ ద్వారా తమ సమస్యలు పరిష్క రించు కోవాలని కోరారు. ఈ సమావేశంలో డీఎస్పీ నరసింహా మూర్తి, పోలీస్ శాఖసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బాలికల హాస్టల్ విద్యార్థులను పరామర్శించిన శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 03:**
శ్రీకాళహస్తి పట్టణం తెలుగు గంగకాలనీలో గల బీసీ బాలికల హాస్టల్ విద్యార్థులు కలుషిత ఆహారం తిని తీవ్ర అస్వస్థతకు గురికావడంతో స్థానిక ఏరియా హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం వారిని తరలించిన నేపథ్యంలో ఆసుపత్రి వద్దకు చేరుకుని వారిని పరామర్శించి. ఘటనకు గల కారణాలను తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పేద విద్యార్థుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని మెరుగైన వైద్యం అందించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్య దర్శి షేక్ కరీముల్లా, శ్రీకాళహస్తి మండల యువత అధ్యక్షులు నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చందు, చరణ్, సారధి తదితరులు పాల్గొన్నారు.

# చిల్లిగవ్వ ఇవ్వని వ్యక్తులు పీ4పై విమర్శలా?

**సామాజిక బాధ్యతగా గతంలో జన్మభూమి.. ఇప్పుడు పీ4**
**బనకచర్లతో ఎవరికీ నష్టం లేదు**
**మామిడి రైతుల సమస్యలు తీరుస్తాం..**
**రైతులకు మాపై నమ్మకం ఉంది**
**కుప్పంలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 03:**
చిల్లిగవ్వ ఇవ్వని వారు పీ-4 విధానాన్ని విమర్శిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. పేదరికం తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ముందుకెళుంటే.. దాన్ని అడ్డుకునేందుకు కొందరు రకరకాల విమర్శలు చేస్తున్నారని చంద్రబాబు అన్నారు. కుప్పంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు వివిధ అంశాలపై స్పందించారు. మీడియా సమావేశం సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. “పేదల్ని ఆదుకునేందుకు మార్గదర్శకుల్ని అన్వేషిస్తుంటే ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వ వనరుల్ని దోచుకోవడం తప్ప చిల్లిగవ్వ ఖర్చు పెట్టని వాళ్లు రాజకీయాలు చేస్తున్నారు. సామాజిక బాధ్యత కింద సమాజానికి ఏదైనా చేస్తూనే ఉండాలి. గతంలో జన్మభూమి పిలుపునిచ్చాను, ఇప్పుడు పీ4 పేరిట కార్యక్రమం చేపట్టాం. గతంలో నేను చేసిన సాయంతో బాగా చదువుకుని అమెరికాకు వెళ్లి డబ్బులు సంపాదించిన వ్యక్తులు ఇప్పుడు మార్గదర్శకులుగా మారుతున్నారు. కుప్పం నియోజకవర్గంలోని తిమ్మరాజుపల్లి గ్రామ పేదలను పీ4 ద్వారా ఆదుకుంటామని ఓ కుటుంబం ముందుకు వచ్చింది. ఈ స్ఫూర్తినే నేను కోరుకుంటున్నాను. ప్రజలు సహకరిస్తుంటే.. కొందరికి నచ్చడం లేదు. కానీ ప్రభుత్వం తనపని తాను చేసుకునిపోతూనే ఉంటుంది. ఆర్థిక అసమానతలు తగ్గించి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే మా లక్ష్యం.” అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం లేదు**
“బనకచర్ల ప్రాజెక్టుతో ఎవరికీ నష్టంలేదు. కొందరు దీనిపై అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారు. తెలంగాణాలో చాలా ప్రాజెక్టులకు నేనే శంకుస్థాపనలు చేశా. గోదావరిలో నీళ్లు ఎగువన ఉన్న రాష్ట్రాలు, దిగువన ఉన్న రాష్ట్రాలూ వినియోగించుకోవచ్చు. రెండు వేల టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయి... ఆ నీటిని వాడుకుంటే రెండు రాష్ట్రాలకూ ప్రయోజనం. గోదావరిపై తెలంగాణా కట్టిన ప్రాజెక్టులను నేను వ్యతిరేకించలేదు. రాబోయే రోజుల్లో అతిపెద్ద సవాలు ఆరోగ్యమే. పేదలకు ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా అత్యాధునిక సౌకర్యాలనూ పేదలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. కుప్పంలో టాటా భాగస్వామ్యంతో డీజీ నెర్వ్ సెంటర్ ప్రారంభించాం. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాం. నా నియోజకవర్గం కుప్పంలో ఇంటింటికీ ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించా. తెలుగుదేశం పార్టీకి ఓ యంత్రాంగం ఉంది. మాది కేడర్ బేస్డ్ పార్టీ. నెల రోజుల పాటు జరిగే కార్యక్రమంలో లీడర్లు.. కేడర్ అంతా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తారు.అలాగే లోటుపాట్లు ఏమైనా ఉన్నా.. తెలుసుకుంటారు.” అని సీఎం వెల్లడించారు.

**మామిడి రైతులను ఆదుకుంటాం**
”కూటమి ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తోంది. సమర్థవంతంగా సమస్యల్ని పరిష్కరిస్తాం. తల్లికి వందనం పథకాన్ని ఏడుగురు పిల్లలు ఉన్నా ఇచ్చాం. ఒక్క కుటుంబానికి రూ.1.05 లక్షలు లబ్ది కలిగింది. పేదల సేవలో ద్వారా 64 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం. ఏడాదికి 34 వేల కోట్లు వ్యయం చేస్తున్నాం. ముందుగా చెప్పినట్టే ఏప్రిల్ నెల నుంచే పెంచిన పెన్షన్లు ఇచ్చాం. వాలంటీర్లు లేకపోతే పెన్షన్లు ఇవ్వలేమని నానా యాగీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డులు తారుమారు చేసేశారు. ప్రజలు చేస్తున్న 10 ఫిర్యాదుల్లో 8 భూ వివాదాలవే ఉంటున్నాయి. బ్లాక్ చెయిన్ ద్వారా ఈ సమస్యను సరిచేస్తున్నాం. గతంలో ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ల్యాండ్ రికార్డులు నిర్వహించిన రాష్ట్రం. మంచి రెవెన్యూ వ్యవస్థను గత ప్రభుత్వం నాశనం చేసింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకుంటోంది. గతంలో ఎప్పుడైనా మామిడికి అదనంగా రూ.4 ఇచ్చి కొనుగోలు చేశారా..? ఈసారి దిగుబడి బాగా వచ్చింది, అంతర్జాతీయ మార్కెట్లో సమస్య ఏర్పడింది. పండించిన పంటకు విలువ జోడింపు, ఫుడ్ ప్రాసెసింగ్ చేయాల్సి ఉంది. మామిడి రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం. పల్ప్ కంపెనీలు సిండికేట్ అయ్యాయనీ అంటున్నారు. దీన్ని సెట్ చేస్తాం. శవరాజకీయాలు చేసిన వారు ఇప్పుడు మామిడి రైతులపై ప్రేమ కురిపిస్తున్నారు. మామిడి రైతుల సమస్యలను మేం పరిష్కరిస్తాం.. మాపై రైతులకు నమ్మకం ఉంది. గతంలో డ్రిప్ ఇరిగేషనుకు నిధులు ఇచ్చారా..? ఏనాడైనా హార్టీకల్చర్ సాగును పట్టించుకున్నారా..? ఇప్పుడేదేదో మాట్లాడితే రైతులు నమ్మరు. అన్నదాత సుఖీభవకు మేం రూ.20 వేలు ప్రకటించాం. గత ప్రభుత్వం 7 వేలే ఇచ్చింది.” ఇని చంద్రబాబు చెప్పారు.




**ఫేక్ ప్రచారం.. ఫేక్ రాజకీయం..**
“ఫేక్ ప్రచారాలతో రాజకీయాలను దిగజారుస్తున్నారు. కరుడు గట్టిన నేరస్తులు ఆర్థిక ఉగ్రవాదుల్లా అవినీతి చేశారు. వాళ్ల కార్యకర్త వాళ్ల కారు కిందపడితే మానవత్వంతో ఆస్పత్రికి తీసుకెళ్లాలి. సామాజిక స్పృహతో వ్యవహరించి ప్రమాదానికి గురైన వ్యక్తిని ఆస్పత్రికి తీసుకెళ్లాలి. కనీసం నిలబడకుండా, అతని మనుషులు ప్రమాదానికి గురైన వ్యక్తిని కుక్కపిల్లలా పక్కన పడేసి పోయారు. మృతుడి భార్యను పిలిపించి బెదిరించి రాజకీయ ప్రకటనలు చేయిస్తున్నారు. రాజకీయ ముసుగు వేసుకున్న రౌడీల్లా అరాచకాలు చేస్తున్నారు. ఇలా అరాచకాలు, అక్రమాలు చేస్తూ రాష్ట్రానికి పెనుసవాలుగా మారుతున్నారు. ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**గ్రేస్ మేరియా చారిటబుల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో**
## ఉచిత వైద్య శిబిరం



గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 03:
కుప్పం నియోజకవర్గం గుడిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో గ్రేస్ మేరియా చారిటబుల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు 400 మంది విద్యా ర్థులకు ఉచితవైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు అందించడానికి ట్రస్ట్ ముందుండుతుందని ట్రస్టీ అయిన ఆరోగ్యరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసు మేరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.రాజేంద్రరెడ్డి, పీటీసర్ గణేశ్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఘనంగా వీడ్కోలు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 3:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా కుప్పం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని గురువారం సాయంత్రం 5.10 నిమిషాలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో బెంగళూరుకు బయలుదేరి వెళ్ళారు. గురువారం సాయంత్రం శాంతిపురం మండలం తుమ్మిశి వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుంచి బెంగళూరులోని హాల్ విమానాశ్రయానికి వెళ్లి అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడకు బయలుదేరి వెళ్లారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన వీడ్కోలు పలికిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం డాక్టర్ సురేష్ బాబు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143
WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్: 9440352036
Associate Editor: Tirumalasetty Koteswara Rao | Volume: 1 | Issue: 1 | Date: 17.08.2022 | Price: Rs.3/- | Pages: 4

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143